

సీఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న డీఎస్పీ

చిత్తూరుఅర్బన్: పోలీస్ శాఖలో విశిష్ట సేవలకు పలమనేరు డిఎస్పి ఎన్.సుధాకర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రెసిడెంట్ మెడల్‌ను అందుకున్నారు. మంగళవారం విజయవాడలో జరిగిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా పలమనేరు డీఎస్పీ ఎన్.సుధాకర్ రెడ్డి ప్రెసిడెంట్ మెడల్‌ను అందుకున్నారు.ర



అవార్డు అందుకుంటున్న డీఎస్పీ సుధాకర్‌రెడ్డి

జయహో భారత్..!

వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: భారత 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా, కన్నుల పండుగగా జిల్లా యంత్రాంగం నిర్వహించింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ, విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్‌కి జిలా కలెక్టర్ సగిలి షన్ మోహన్, ఎస్పి వై.రిషాంత్ రెడ్డి స్వాగతం పలికారు. ఇంచార్జ్ మంత్రి ఉదయం 9.10 గంటలకు జాతయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు, జెడ్పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, జేసి పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ ఛైర్మన్ శాంతి, ఏఎస్‌పిలు నాగేశ్వరరావు, సుధాకర్ రావు, శ్రీలక్ష్మి, జెడ్పి వైస్‌ఛైర్మన్ రమ్య, జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, జెడ్పి మహిళాస్థాయి సంఘ ఛైర్మన్ భారతి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన పోలీస్ పెరేడ్‌ను జిల్లా కలెక్టర్, ఎస్పిలతో కలసి పోలీస్ పెరేడ్ వాహనంలో వెళ్లి పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో సాధించిన ప్రగతిని ఇంచార్జ్ మంత్రి ప్రసంగ పాఠంగా చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమాభివృద్ధి పథకాలకు సంబంధించిన శకటాలు ప్రదర్శన, వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు దేశభక్తిని పెంపొందించేలా చేసిన సత్యప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలను కనపరచిన ఉద్యోగులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. పోలీస్‌శాఖకు సంబంధించి మహోన్నత సేవాపతకం డిఎస్‌పి బాబు ప్రసాద్, ఇన్స్పెక్టర్ గంగిరెడ్డి, సేవాపతకం ఏఎస్ఐ సుధాకర్ పిళ్లై, హరికష్ణ, డబ్బు ఏఎస్‌ఐ లక్ష్మి, ఏఎస్ఐ శ్రీనివాసులు నాయుడు, హెచ్‌సి భాగ్యయ్య, నాగేంద్ర, అంత్రిక్ సురక్ష సేవాపతకం రాజేష్, చలపతి, పిసి ఫైరోజ్ అందుకున్నారు. జిల్లా అధికారులు డిఆర్‌డిఏ, మెప్మా, హౌసింగ్, డ్వామా పిడిలు తులసి, రాధమ్మ, పద్మనాభం, గంగా భవానీ, సాంఘీక సంక్షేమ శాఖాధికారి రాజ్య లక్ష్మి, నగర కమిషనర్ అరుణలతో పాటు ఎంపికైన అధికారులు, సిబ్బంది ప్రశంసా పత్రాలు పొందారు. శకటాలు పరదర్శన కార్యక్రమాలలో మొదటి, రెండవ, మూడవ బహుమతి అందుకున్న విజేతలకు బహుమతి, జ్ఞాపికను, సాంస్కృతిక కార్యక్రమాలు చేసిన పాఠశాల విద్యార్థులకు మొమెంటోలను అందించారు. గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ శాఖల స్టాల్స్‌ను జిల్లా కలెక్టర్, ఎస్పిలతో కలసి ఇంచార్జ్ మంత్రి తిలకించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల సంబంధించిన మెగా చెక్కులను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో చివరగా జాతీయ గీత లాపనతో వేడుకలు ముగిశాయి.

విజయం విద్యాసంస్థల్లో...

విజయం విద్యాసంస్థల్లో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ తేజోమూర్తి , అకాడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ జీవరత్నమ్ నాయుడు, బిజినెస్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మురళి కష్ణ, సీబీఎస్ఈ ప్రిన్సిపాల్ కౌసల్య, విజయం స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి పాల్గొన్నారు.

బృందావన్‌ల్లో..

స్థానిక సంతపేట నాగాలమ్మగుడి వద్ద గల బృందావన్ ఇంగ్లీష్ మీడియంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కరెస్పాండెంట్ శైలజకుమారి జెండాను ఎగురవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

బోమ్మ సముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరశ్చంద్రశేఖర్ త్రివర్ణ పతాన్ని ఎగరవేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

గంగాధర నెల్లూరు: సింగిల్ విండో కార్యాలయంలో త్రీమెన్ కమిటీఛైర్మన్ వేల్కూరు బాబురెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఇన్బనాధన్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అనిత, ఎంపీడీవో శ్రీదేవి, వైస్ఎంపీపీ హరిబాబు, పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ రామాంజనేయులు, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఒ వినతశ్రీ, ఎమ్మార్సీ కేంద్రంలో ఎంఈవోలు ఆంజనేయులు శెట్టి, హౌసింగ్ కార్యాలయంలో డీఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ రాజా, పీహెచ్‌సీలో డాక్టర్లు దుర్గాదేవి, షర్మిల, తూగుండ్రం పీహెచ్‌సీలో డాక్టర్లు దివ్య, ప్రశాంత్ జాతీయ జెండాను ఆవిష్కరించి, మిఠాయిలు పంచిపెట్టారు.

వి.కోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ యువరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నారాయణ ఈ టెక్నో పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మార్వో చిట్టిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పట్టణంలోని పాఠశాలలో ప్రిన్సిపల్ గీత ఆధ్వర్యంలో విద్యార్థులు భారీర్యాలీ నిర్వహించారు. వి.కోట కార్యాలయం వద్ద సర్పంచ్ పిఎస్ లక్ష్మీజాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

బంగారుపాళ్యం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అమరావతి, పంచాయతీలో సర్పంచులు, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో జెండాను ఎగరవేసి స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.

గంగవరం: స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో జెడ్పిటిసి పార్వతమ్మ, ఎంపిపి వెంకటరమణ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అమర్నాథ్, పోలీస్‌స్టేషన్‌లో సిఐ అశోక్‌కుమార్, మండలంలోని అన్ని సచివాలయ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జెండా ఎగరవేశారు.

ఎస్ఆర్‌పురం: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కష్ణయ్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లోకనాథ పిళ్లై, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై షేక్షావలి, వెలుగు కార్యాలయంలో ఎంఆర్‌సి కార్యాలయంలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మండల స్థాయి అధికారులతో కలిసి స్థానిక సర్పంచ్ హరిత కుప్పయ్య, జెడ్పిటిసి రమణ ప్రసాద్‌రెడ్డి, జనార్ధన్ జాతీయ జెండాను ఎగురవేశారు.

బైరెడ్డిపల్లి: తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కుమారస్వామి, మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపీపీ మొగసాల రెడ్డప్ప, మహతి ఫౌండేషన్ సంస్థ మేనేజర్ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో జెండారు ఎరుగవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

కుప్పం: మున్సిపాలిటీలోని నారాయణ స్కూల్ యాజమాన్యం విద్యార్థులతో 100 మీటర్ల జాతీయ జెండాను కుప్పం పట్టణంలోని కుప్పం చెరువు నుండి కుప్పం పురవీధుల్లో ప్రదర్శించారు.


కార్వేటినగరం: ఎంపీడీవో కార్యాలయానికి రెండు కిలో మీటర్ల దూరంలో సుమారు 300 అడుగులు ఎత్తు ఉన్న బొల్లిగుట్టపై గ్రామ యువకులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్థానిక శ్రీలక్ష్మి నరసింహా ప్రైవేటు కళాశాల యాజమాన్యం దిలీప్ కుమార్, ధనంజయరెడ్డి, విద్యార్థులు 164 అడుగుల జాతీయ పతాకాన్ని గ్రామ వీధుల్లో ఊరేగించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద, పోలీస్ స్టేషన్ వద్ద ఎంపీపీ లతబాలాజీ, మండల కోఆపషన్ మెంబర్ పట్నం ప్రభాకరరెడ్డి ఎంపీడీవో మోహన మురళీ, ఎంఈవో విజకుమార్, ఈవోపీఆర్డీ లక్ష్మీపతి జెండా ఎగురవేశారు.

యాదమరి: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ బి.ధనుంజయ రెడ్డి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు సురేష్, ఎంపీడీవో శివరాజ్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ హనుమంతు, పోలీస్ స్టేషన్లో ఎస్సై సుమన్, యాదమరి పీహెచ్సీ నందు డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్, సురేఖ, విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి రుక్మిణి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో సేఫ్టీ మేనేజర్ అఖిలేష్ జెండాను ఎగురవేశారు.

పాలసముద్రం: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు, తహశీల్దార్ బాబు, ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ జెండాను ఎగురవ వేసి పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు.



విజయం విద్యాసంస్థల్లో..



ఎస్ఆర్‌పురంలో..



వి.కోటలో..



వి.కోట నారాయణ పాఠశాల విద్యార్థుల ర్యాలీ



యాదమరిలో ర్యాలీ..



బృందావన్ స్కూల్‌లో..



బొమ్మసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



బైరెడ్డిపల్లిలో..



బంగారుపాళ్యంలో..



గంగవరంలో..



జిడి నెల్లూరులో..



కార్వేటినగరంలో..




కుప్పంలో..



పాలసముద్రంలో..

ఉత్తమ జిల్లా అధికారిగా కమిషనర్


చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె.అరుణ జిల్లా ఉత్తమ అధికారిగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. మంగళవారం చిత్తూరు పోలీస్ మైదానంలో ఘనంగా జరిగిన భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా ఇన్చార్జి మంత్రి ఉషశ్రీ చరణ్, కలెక్టర్ సగిలి షన్మోహన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. నగర కమిషనర్ అరుణ ఉత్తమ జిల్లాస్థాయి అధికారిగా ఎన్నికైన సందర్భంగా పలువురు ప్రముఖులు, నగరపాలక అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. నగరపాలక కార్యాలయంలో మేయర్ ఎస్.అముద జాతీయ జెండా ఎగురవేయగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్లు ఆర్. చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి వందన సమర్పణ చేశారు.



ఉత్తమ సేవలకు అవార్డు అందుకుంటున్న నగర కమిషనర్

సచివాలయ ఇంజినీర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

విధి నిర్వహనలో ఉత్తమ ప్రతిభ కనబరచిన బంగారుపాళ్యం మండలం వెలుతురు చెను సచివాలయ అసిస్టెంట్ ఇంజనీర్ వెంకటేష్ రాష్ట్రస్థాయి అవార్డును సొంతం చేసుకున్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడకలు విజయవాడలో రాష్ట్ర జిఎస్‌డబ్ల్యూఎస్ డైరెక్టర్ శ్రీలక్ష్మిష చేతుల మీదుగా వెంకటేష్ అవార్డును అందుకున్నారు. వెంకటేష్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకోవడం పట్ల సచివాలయ ఇంజనీర్స్ అసోషియేషన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



అవార్డును అందుకుంటున్న వెంకటేష్

జడ్పీ సీఈవోకు ఉత్తమ సేవా పురస్కారం

జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్‌రెడ్డి 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవాపురస్కారం అందుకున్నారు. జెడ్పి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకులు నిర్వహించారు. జిల్లా పరిషత్‌లో ఉత్తమసేవలు అందించిన ఉద్యోగులకు జిల్లా పరిషత్ ఛైర్మెన్ శ్రీనివాసులు, సీఈవో ప్రభాకర్‌రెడ్డి అవార్డులను ప్రదానం చేశారు. వైస్ ఛైర్మెన్‌లు ధనంజయరెడ్డి, రమ్య, జిల్లా పరిషత్ స్టాడింగ్ కమిటి సభ్యులు, జెడ్పిటీసీలు పాల్గొన్నారు.



ఉత్తమ సేవా అవార్డును అందుకుంటున్న జడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి

నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు

ఇన్‌చార్జి మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు కింద చేపట్టిన ఎన్నో వినూత్నమైన పథకాలను చిత్తూరు జిల్లాలో అందరి సహకారంతో సమర్ధవంతంగా అమలు చేస్తున్నాయని, ఈ ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు సాధించిన ప్రగతి వివరాలను మంత్రి ఉష శ్రీచరణ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి జిల్లా ప్రగతిని వివరిస్తూ ఆరోగ్యమే మహాభాగ్యంగా గ్రామీణ ప్రజలకు ఉత్తమ వైద్యం ఆరోగ్య సంరక్షణ కోసం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 32 మండలాలలో 44 సంచార వాహనాల ద్వారా 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైఎస్ఆర్ విలేజ్ హెల్త్‌క్లినిక్ ద్వారా సచివాలయ స్థాయిలో ప్రతి గడపకు వైద్య సేవలు అందిస్తున్నామని, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా 3,255 జబ్బులకు ఉచిత వైద్యం అందిస్తున్నమని, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా కింద జిల్లాలో ఇప్పటి వరకు 46,873 మందికి రూ.25కోట్లు ఖర్చు చేసామని, 86,520 మందికి ఆపరేషన్లు చేసి రూ.183 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. 'జగనన్న గోరుముద్ద' కింద 2,461 పాఠశాలల్లో ఉన్న 1,63,704 మంది పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం మధ్యాహ్న భోజన పథకం అందిస్తున్నామని, ఈ ఏడాది రూ.41.8 కోట్లు వెచ్చించి 1,67,154 మంది విద్యార్థులకు జగనన్న కిట్లను సరఫరా చేశామని, రూసా పథకం కింద రూ.14 కోట్లతో ద్రావిడ యూనివర్సిటీ నందు అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి పూర్తి చేస్తున్నామని, జగనన్న అమ్మఒడి ద్వారా భాగముగా 2022-23 విద్యా సంవత్సరంలో జిల్లాలో 1,53,345 మంది తల్లులకు మొత్తం రూ.229కోట్లు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ చేశామని, జిల్లాలో 12 ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌పరిధిలో 2,420 అంగన్వాడీ కేంద్రాల పరిధిలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కింద 7నెలల నుండి 3 సంవత్సరాలలోపు గల 59,034 మంది పిల్లలకు బాలామతంతో పాటు కోడిగుడ్లు, పాలు అందజేస్తున్నామని తెలిపారు.

రైతు సంక్షేమంలో భాగంగా ఈ ఏడాది డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా క్రింద 2,27,010 మంది రైతు కుటుంబాలకు రూ.125 కోట్లు, పిఎం కిసాన్ కింద 2,26,960 మంది రైతు కుటుంబాలకు రూ.45 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమ చేసామని, ఉద్యానశాఖ ద్వారా రాష్ట్రీయ కషి వికాస్ యోజన పథకం కింద 150 హెక్టార్లలో పందిరి నిర్వహణ, హైబ్రిడ్ కూరగాయల సాగు పథకాలకు గాను 146 హెక్టార్లు ప్రగతి సాధించామని, జిల్లాలో 39,847 ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తూ రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో ఉన్నామని, ఈ సంవత్సరం జూలై వరకు 1,372 మెట్రిక్ టన్నుల పట్టుగూళ్ళ ఉత్పత్తి చేయగా రూ.698కోట్లు పట్టు రైతులకు ఆదాయం చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోనే అత్యధికంగా మన జిల్లాలో ఇప్పటి వరకు రూ.886 కోట్లు గహ నిర్మాణాల కొరకు ఖర్చు చేశామని తెలిపారు.

జిల్లా పరిషత్ ద్వారా 15 ఆర్థిక సంఘ నిధుల నుండి 2023-24 ఆర్థిక సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో త్రాగునీటి సౌకర్యం, శ్మశాన వాటికల అభివద్ధి కొరకు 153 పనులను రూ.10 కోట్లతో చేపట్టామని, జగనన్న స్వచ్ఛసంకల్పంలో భాగంగా జిల్లాలోని 697 గ్రామ పంచాయతీలకు గానూ 591 గ్రామ పంచాయతీల యందు తడిచెత్త, పొడిచెత్త సేకరించి సాలిడ్‌వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్‌లకు తరలిస్తున్నామని, పంచాయతీరాజ్ శాఖ ద్వారా 328 గ్రామ సచివాలయ భవనాలు, 311 రైతుభరోసా కేంద్రాలు నిర్మించామన్నారు. చిత్తూరు సహకార చక్కెర కర్మాగారంలో 450మంది ఉద్యోగులకు రూ.32.20 కోట్లు బకాయిలు చెల్లించామని, జిల్లాలో కొత్తగా ఏర్పడిన పుంగనూరు డివిజన్‌లో ఈఆర్థిక సంవత్సరం కొత్తగా 6 విద్యుత్ ఉపకేంద్రాలను రూ.18.5కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసి నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు, జెడ్‌పి ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్‌పి వై.రిషాంత్ రెడ్డి, చిత్తూరు ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద, జేసి పి.శ్రీనివాసులు, రాష్ట్ర ఈడిగ కార్పొరేషన్ ఛైర్మన్ శాంతి, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, ఏఎస్‌పిలు నాగేశ్వర రావు, సుధాకర్ రావు, శ్రీ లక్ష్మీలు, జెడ్పి వైస్‌ఛైర్మన్ రమ్య, జెడ్పి సీఈఓ ప్రభాకర్ రెడ్డి, డిఆర్డీఏ, డ్వామా, హౌసింగ్, మెప్మా పిడిలు తులసి, గంగాభవానీ, పద్మనాభం, రాధమ్మ, చిత్తూరు ఆర్డీఓ రేణుక, జెడ్పి మహిళా స్థాయి సంఘ ఛైర్మన్ భారతి పాల్గొన్నారు.



స్టాల్స్‌ను సందర్శిస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి

ఆకట్టుకున్న స్టాల్స్

వివిధ శాఖల ద్వారా అభివద్ధి, సంక్షేమం పథకాల గురించి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను చిత్తూరు జిల్లా ఇంచార్జి మంత్రి, ఉషా శ్రీచరణ్ పరిశీలించారు. అగ్నిమాపకం, పోలీస్, విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమం, సమాచారశాఖ, వైద్యఆరోగ్య, స్త్రీశిశు సంక్షేమం, మెప్మా, డిఆర్డీఏ, మత్స్యశాఖ, పట్టుపరిశ్రమ, గిరిజన కార్పొరేషన్, పశు సంవర్ధక, ఉద్యాన, ఎపిఎంఐపి, వ్యవసాయ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ, రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయితీలలోను ఆగస్టు 15 నుండి నగదు రహిత ఆధారిత చెల్లింపులను మంత్రి, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి పెద్దిరెడ్డి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల, వయో వద్ధుల సంక్షేమ శాఖ ఎడి శ్రీనివాస్ రావు, సమాచార శాఖ ఇంచార్జి డిడి పద్మజ, డిఎంఅండ్ హెచ్ఓ ప్రభావతి దేవి, డ్వామా, డిఆర్డీఏ పీడీలు గంగభవాని, తులసి, పశుసంవర్ధకశాఖ జెడి.ప్రభాకర్, డిపిఓ లక్ష్మి, జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఉద్యాన శాఖ మధుసూదన్ రెడ్డి, డీఏఓ మురళికష్ణ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నగరపాలక సంస్థ శకటం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక కమిషనర్ డాక్టర్ జె.అరుణ ఆధ్వర్యంలో ప్రజారోగ్యశాఖ అధికారులు రూపొందించిన శకటాన్ని చిత్తూరు పోలీస్ మైదానంలో జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకల పెరేడ్ లో ప్రదర్శించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త సేకరణ, రవాణా, వ్యర్థాల నిర్వహణ, యంత్రాల వినియోగం, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి అంశాలతో రూపొందించిన నగరపాలక సంస్థ శకటం స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

నగరపాలక సంస్థ శకటం



బహుమతులు అందుకున్న వ్యవసాయ, డ్వామా, పంచాయతీశాఖల శకటాలు

ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమాభివద్ధి పథకాలకు అద్దంపట్టేలా శకటాల ప్రదర్శన జరిగింది. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పలు శాఖల ద్వారా అందిస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను తెలుపుతూ శకటాల ప్రదర్శన సాగింది. ఈ శకటాల ప్రదర్శనలో భాగంగా తొలుత పోలీస్‌శాఖ వారిచే శకట ప్రదర్శన దిశ పోలీసింగ్ వ్యవస్థ, ఫాల్కాన్ వాహన ప్రదర్శన మిస్ట్ బుల్లెట్, మిస్ట్ జీపు, ఐఎఫ్‌బి బోట్, రెస్క్యూ టెండర్ వాహనాలను ప్రదర్శిస్తూ అగ్నిమాపక శకటాలు చిరుధాన్యాల పంట, డాక్టర్ వై.యస్.ఆర్ రైతు భరోసా, ఉచిత పంటల భీమా పథకాలపై అవగాహన కల్పిస్తూ సాగిన వ్యవసాయశాఖ శకటం, ఉపాధి హామీ, జల్‌శక్తి అభియాన్ వంటి సమగ్ర గ్రామీణాభివద్ధి లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రామాలను తెలియపరుస్తూ జిల్లా నీటి యాజమాన్య సంస్థ శకటం వైఎస్ఆర్ క్రాంతిపథం ద్వారా చేపడుతున్న పించన్ల పంపిణీ, చేయూత మహిళా మార్ట్, వైఎస్ఆర్ చేయూత, ఆసరా పథకాలను తెలుపుతూ సాగిన డిఆర్‌డిఏ శకటం, నవరత్నాలు, పేదలందరికీ ఇళ్లు పథకం గురించి తెలుపుతూ గహనిర్మాణ సంస్థ శకటం, సివిల్ సప్లైస్ కార్యక్రమాల ద్వారా చేపడుతున్న శకటం, ఫ్యామిలీ డాక్టర్ విధానం 104, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ 102, 108 వాహన సేవలతో వైద్యఆరోగ్య శాఖ, జగనన్న అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమాలను తెలుపుతూ విద్యాశాఖ, జగనన్న స్వచ్ఛ సంకల్ప కార్యక్రమ లక్ష్యం స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అని తెలుపుతూ జిల్లా పంచాయతీశాఖ, పురపాలిక సంస్థ పరిధిలో చేపడుతున్న కార్యక్రమాల శకటాలను ప్రదర్శించారు. బహుమతులను జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉష శ్రీచరణ్, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, అతిథుల చేతుల మీదుగా అందజేశారు.



డీఆర్‌డీఏ, డ్వామా శకటాలు



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



ప్రజాశక్తి-వెంకటగిరి: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో వెంకటగిరి పట్టణంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల పర్మినెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకోకపోవడంతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు వెంకటగిరి మండల అధ్యక్షులు మంజుల, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్ ప్రసాద్, అధ్యక్షులు వెంకటయ్య, మోహన్, లక్ష్మీ పాల్గొన్నారు.

ఎస్‌పిఎంవివి ని క్లైమేట్ హబ్‌గా మార్చండి



ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మొట్టమొదటి క్లైమేట్ హబ్‌గా తయారు చేసేందుకు అవకాశాలు ఉన్నాయని వాషింగ్టన్ డాక్టర్ మహిళా విశ్వవిద్యాలయంలో పర్యావరణం, సమాజ సుస్థిరత అంశంపై కార్యశాలను నిర్వహించారు. వైస్ ఛాన్సలర్ ప్రొ.డి.భారతి క్లైమేట్ యాక్షన్‌పై సంక్షిప్త నివేదికను అందజేసి, 2050 నాటికి నికర జీరోను సెట్ చేస్తామని, జాతీయ సోలార్ మిషన్, వాటర్ మిషన్ వాతావరణ చర్యలలో కీలకమైనవని ఆమె వివరించారు. ఎస్‌పిఎంవివి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్.రజిని పర్యావరణం స్నేహపూర్వక చొరవ అని చెప్పారు. విశ్వవిద్యాలయంలో అమలు చేయడం, అలాంటి చర్యల కారణంగా తాము న్యాక్–ఎం పొందామన్నారు. మాజీ రిజిస్ట్రార్, కార్బన్ న్యూట్రాలిటీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.ఎమ్.మమత, డాక్టర్.బార్ట్ ఫిషర్ గురించి పరిచయం చేశారు. వాక్సన్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఇందిరా దాస్ అసోసియేట్ ప్రొఫెసర్ సుస్థిరతపై ప్రసంగించారు. వైస్ ఛాన్సలర్, గౌరవ అతిథి, క్రెస్ట్ టీమ్ ని సత్కరించారు. కార్యక్రమంలో డీన్స్, హెచ్‌వోడీలు, మాజీ డీన్‌లు, ఫ్యాకల్టీ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడులు అరికట్టాలి




ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని... దాడులు అరికట్టాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా నాయకులు వెంకటేశులు, దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నందయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ప్రభుత్వాలు మారినా దళితుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దళితులకు తితిదేలో ఈవోగా, ఛైర్మన్‌గా దళితులకు ఇవ్వకుండా వివక్ష చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా దళితులకు అన్ని అవకాశాలు కల్పించాలని, దళితులపై దాడులను అరికట్టాలని.. కుల వివక్షను విడనాడాలని అన్నారు. లేనిపక్షంలో అన్ని దళిత సంఘాలతో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం, వెంకటేష్, రామలింగం, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి.. పోలీసులకు ఫిర్యాదు



ప్రజాశక్తి-బాలాయపల్లి : మండలంలోని అంబలపూడి గ్రామంలోని ప్రభుత్వ భూమిని గత పదేళ్లగా అదే గ్రామానికి చెందిన కొందరు దళితులు సాగు చేసుకుంటున్నారు. సోమవారం గుండాల పణి తాను సాగు చేసుకుంటున్న వ్యవసాయ పొలంలో జేసీబీతో చదును చేస్తుండగా అదే గ్రామానికి చెందిన అశోక్ కత్తులతో దాడి చేశాడు. దీంతో పలువురు గాయపడ్డారు. మంగళవారం వ్యవసాయ రైతు కూలీ సంఘం, కుల వివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో పోలీసులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రైతు కూలి సంఘం నాయకుడు జోగి శివకుమార్, కుల వివక్ష పోరాట సమితి నాయకుడు అడపాల ప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వ భూమిని భూమిలేని పేదల సాగు చేసుకుంటే ఇలా దాడి చేస్తారా అని ఆరోపించారు. ఎప్పటినుంచో సాగు చేసుకుంటున్న భూమిని అశోక్‌కు ఎలా వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల సాగు చేసుకున్న భూమికి భూములు జోలికి వస్తే ఊరుకునేది లేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో కులవివక్ష పోరాట సమితి నాయకులు సురేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఉచిత వైద్యసేవలు



ప్రజాశక్తి-వెంకటగిరి: జర్నలిస్టులకు తన వంతు సాయం చేస్తానని.. డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన పాల కేంద్రంలోని తన కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. శిబిరంలో ఆర్థోపెడిక్, జనరల్ వైద్య నిపుణులు అందుబాటులో ఉంటామన్నారు. ఈ అవకాశాన్ని జర్నలిస్టులు, కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుక్కల స్వైర విహారం

ప్రజాశక్తి-తిరుచానూరు: తిరుచానూరులో కుక్కల బెడద అధికంగా ఉంటోంది. వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ పాదచారులను వెంటపడి కరవడంతో భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక ముత్తునగర్‌లో కేటరింగ్ పనులు చేసుకుంటున్న శ్రీనివాసన్ అనే వ్యక్తిని మిద్ది పైకియ వెళ్లి కరవడంలో గ్రామస్థుల్లో భయం మొదలైంది. పంచాయతీ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిజమైన పేద అసైన్డ్ దారులకు
అన్యాక్రాంతమైన భూములను అప్పగించాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్



సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-పలమనేరు: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్సుద్వారా నిజమైన పేదలనుండి ఏ కారణం చేతనైనా అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి వారికి లేదా వారి వారసులకు అప్పగించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పలమనేరు గాంధీ పార్కులో చిత్తూరు జిల్లా వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశం శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సుబ్బారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి హంగేరి ఓబులరాజు మాట్లాడుతూ జిల్లాలో అసైన్డ్ లబ్ధిదారుల లిస్టులు ఇప్పటి వరకు ఏ మండలంలో ప్రకటించలేదని, కలెక్టరు చొరవ తీసుకొని వెంటనే అసైన్డ్ భూముల లిస్టులు ప్రకటించాలని తెలిపారు. ఈ లిస్టులు ప్రకటించినట్టు అన్ని గ్రామాల్లో దండోరా వేయించి అభ్యంతరాలు తెలపడానికి సమయం వారం రోజులు లేకుండా నెలరోజులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలకు ముందు అన్యాక్రాంతమైన భూములను తిరిగి ఎవరికి అప్పగిస్తారో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని, ఇది ఈ రాష్ట్రంలో పేదలైన అసైన్డ్ లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందనే భయందోళనలో పేదలు, దళితులు ఉన్నారని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా యంత్రాంగం ఈ అనుమానాలను నివృత్తి చేసి అన్యాక్రాంతమైన అసైన్డ్ భూములను తిరిగి అసలైన లబ్ధిదారులకు లేదా వారి వారసులకు స్వాధీనం చేసి న్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వానిదంలో ఉన్న భూములు, అనర్హుల చేతిలోని ప్రభుత్వ భూములను తీసుకొని భూమిలేని పేద, దళితులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా జిల్లా యంత్రాంగం నిజాయితీగా, చిత్తశుద్ధితో వ్యవహరించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో వి.కోట, గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్దపంజాణి, పలమనేరు, కుప్పం మండలాల ముఖ్యమైన నాయకులు గోపి, వేణు, గణేష్, శివ, సుందర్, బాబు, వెంకటముని తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయండి



పజాశక్తి-రామకుప్పం: మండలంలో యువతీ, యువకుల ఓటరు నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని బిఎల్ఓ లకు టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి కోరారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో బిఎల్ఓ లు, ముఖ్య నేతలతో వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ సిబ్బందితో పాటు బిఎల్ఓ లు ఓటర్ నమో దు ప్రక్రియ వేగవంతం చేసి, మతి చెందిన వారిని గుర్తించి, నూతన ఓటర్ నమోదు, వలసలు వెళ్లిన వారిని గుర్తించాలన్నారు. ఓటర్ నమోదులో సమస్యాత్మకంగా ఉన్న వాటిని తమ దష్టికి తీసుకొస్తే జి ల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీతా పతి, రామ్మూర్తి, గంట్లప్ప గౌడు, కృష్ణా నాయక్, కామరాజు నాయక్, మనోహర్, సుబ్రీ, రఫీ, గజేంద్ర, బాబు, శ్రీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు మెగా చెక్కు అందజేత



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: డిఆర్‌డిఏ, మెప్మా మహిళా సంఘాలకు చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమం, విభిన్న ప్రతిభావంతుల, వయోవద్ధుల సంక్షేమశాఖ మంత్రి కెవి.ఉషశ్రీ చరణ్ మెగా చెక్కును అందజేశారు. అజాదికా అమత మహోత్సవంలో భాగంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో డిఆర్డిఏ, మెప్మా, విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమ శాఖ ద్వారా 47,109 మంది లబ్ధిదారులకు రూ.54937.92 లక్షల బ్యాంక్ లింకేజీ, శ్రీనిధి, సంబంధించి మెగా చెక్కును జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జేసి పి.శ్రీనివాసులు, ఎస్పీ రిశాంత్‌రెడ్డితో కలసి లబ్ధిదారులకు పంపిణీని చేశారు. డిఆర్‌డిఏ ద్వారా బ్యాంకు లింకేజీ, శ్రీనిధి 37,846 మంది లబ్ధిదారులకు రూ.40626.68లక్షలు మెగా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. మెప్మా ద్వారా బ్యాంకు లింకేజ్ 9240మంది లబ్ధిదారులకు రూ.143 10.00 లక్షలు మెగా చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. విభిన్న ప్రతిభావంతులు, వయోవద్ధుల సంక్షేమశాఖ ద్వారా 23 మంది లబ్ధిదారులకు రూ.1.24 లక్షలు విలువ చేసే వివిధ పరికరాలను పంపిణీ చేశారు. నలుగురికి ట్రై సైకిల్స్‌ను, ఇద్దరికి వీల్ చైర్స్ ను, ఇద్దరికి సీర్ఫేస్‌ను, ఒక్కరికి సిపి చైర్‌ను, ఇద్దరికి ఎల్బో సీర్ఫేస్‌ను, ఇద్దరికి ఆడిజెస్టబెల్ వాకింగ్ స్టిక్స్‌ను, 10 మందికి వినికిడి పరికరాలను పంపిణీ చేశారు. డిఆర్డీఏ, మెప్మా పిడీలు తులసి, రాధమ్మ, నగర పాలక సంస్థ కమీషనర్ డాక్టర్ జె.అరుణ, అడిషనల్ ఎస్పీలు సుధాకర్, శ్రీలక్ష్మి, జడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు.

జాతీయభావం పెంపొందించుకోవాలి



ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: ప్రతిఒక్కరూ దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని జడ్పీటీసీ సభ్యురాలు ఆరని ప్రతిమ తెలిపారు. మంగళవారం బుచ్చినాయుడుకండ్రిగలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆమె ఆజాదీకా అమత్ మహోత్సవ్‌లో భాగంగా నా భూమి నా దేశం కార్యక్రమంలో శిలాఫలకం ఆవిష్కరించి భారతదేశాన్ని నిర్మించడంలో తమ వంతు పాత్ర పోషిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉప సర్పంచ్ మునిరాజా, ఏపీవో భానుప్రియ, గ్రామస్థులు పాల్గొన్నారు.

గంగజాతరను వైభవంగా జరుపుకుందాం



గ్రామసభలో పాల్గొన్న జాతర నిర్వాహకులు

ప్రజాశక్తి-నగరి: గంగజాతరను వైభవంగా జరుపుకుందామని జాతర నిర్వాహకులు తెలిపారు. మంగళవారం స్థానిక కరకంటేశ్వర స్వామి ఆలయంలో గంగ జాతర నిర్వహణపై గ్రామ సభ నిర్వహించారు. గత ఏడాది జాతర నిర్వహణకు సంబంధిత జమా ఖర్చుల వివరాలను వివరిస్తూ గత ఏడాది నిల్వ ఉన్న మొత్తము, అమ్మవారికి అందిన కానుకలు, దాతలు అందించిన సహకారాలను గ్రామ సభ దృష్టికి తెచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన జాతర చాటింపు, 12, 13వ తేదీల్లో గంగజాతర నిర్వహిస్తామన్నారు. గ్రామ దేవత దేశమ్మ బ్రహ్మోత్సవాలను మంత్రి ఆర్కే రోజా టీటీడీ నుంచి పట్టువస్త్రాల సారెను ఇప్పించి చరిత్ర గుర్తుంచునే మహత్తరకార్యం చేశారంటూ జాతర పెద్ద లు కొనియాడారు. అనంతరం జాతర నిర్వాహకులు మాట్లాడుతూ గంగమ్మ దేవతకు కూడా టీటీడీ సారె ఇప్పించేందుకు జాతర పెద్దలు కలిసి మంత్రిని సంప్రదించి విన్నవించుకోవాలన్నారు. ప్రస్తుతం దేశమ్మ దేవాలయం నిర్మాణంలో ఉన్నందున కుంభాభిషేకం జరగకుండా అమ్మవారిని తీసుకురాలేమని జాతరలోపు కుంభాభిషేకం జరగకుంటే జాతరలో గ్రామదేవతల ఊరేగింపు విడిగా నిర్వహించుకోవాల్సి ఉంటుందన్నారు. నగరి జాతర జిల్లా స్థాయిలో ప్రాచుర్యం సంపాదించుకుందని ఈ ఏడాది ఘనంగా నిర్వహించుకుందామన్నారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం జరిపే జాతరను అందరూ కలిసి కట్టుగా ఉండి నిర్వహించుకుందామని దీనికి అందరూ సహకరించాలన్నారు. నిర్వహణకు సంబంధిత సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. తనవంతుగా రూ.లక్ష విరాళం అందిస్తానని చలపతి ప్రకటించారు. కార్యక్రమంలో జాతర పెద్దలు జ్యోతి రెడ్డి, ఆనం సురేష్, రాధాకృష్ణన్, దయానిధి, కృష్ణారెడ్డి, గుణశేఖర్, మణి, ఆర్.బాబు, బాబు రెడ్డి, రామమూర్తి యాదవ్, శ్రీనివాసన్, ఇంద్రయ్య, హరి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడొచ్చినా సిద్ధంగా ఉండాలి



మాట్లాడుతున్న జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్

ప్రజాశక్తి-ఎస్ఆర్ పురం: ముందస్తు ఎన్నికలైనా, సాధారణ ఎన్నికలైనా టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు సిద్ధంగా ఉండాలని గంగాధర నెల్లూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన పుల్లూరు క్రాస్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షులు జయ శంకర్ నాయుడు ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డాక్టర్ థామస్, నియోజకవర్గ మాజీ సమన్వయకర్త చిట్టి బాబు నాయుడు లు ఆరు మండలాల అధ్యక్షులతో కలిసి ఓటర్ల సమగ్ర సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా నాయకులు, కార్యకర్తలతో కలిసి ముందుగా ఎస్ఆర్ పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకం ఎగరవేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు ఓటర్ల జాబితాలను ఆయా బూత్ స్థాయి నాయకులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఫేక్ ఓటర్లను లిస్ట్ నుండి తొలగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దామోదరం, కేఎం రవి మోహన్ నాయుడు, బాలాజీ నాయుడు, బాబు నాయుడు, వేమన్నాయుడు, కొత్తపల్లి రమేష్, గురునాథం తదితరులు పాల్గొన్నారు.



మంత్రి ఉషశ్రీచరణ్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డిపిఒ లక్ష్మి, వ్యవసాయశాఖ జేడి మురళీకృష్ణ, డ్వామా పీడి గంగాభవాని

పలువురికి అవార్డుల ప్రదానం



అవార్డు అందుకుంటున్న నగరి సీఐ సురేష్

ప్రజాశక్తి-నగరి: స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సురేష్ ఉత్తమ సీఐగా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా చిత్తూరులో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఉషశ్రీచరణ్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ, హెడ్‌కానిస్టేబుల్, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న వీఆర్‌వో దామోదరం

యాదమరి: మండలంలోని ముద్దునామాపురం గ్రామానికి చెందిన విలేజ్ రెవెన్యూ అధికారి దామోదరం జిల్లా కేంద్రంలోని సర్వే, భూమి రికార్డుల శాఖలో జా యింట్ కలెక్టర్ రీ సర్వే టీం నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను మంగళవారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అత్యుత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను సర్వే కార్యాలయ సిబ్బంది అభినందించారు.



ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న హెడ్ కానిస్టేబుల్ గజేంద్ర

బంగారుపాళ్యం: మండలంలోని పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గజేంద్రకు పలు కేసుల్లో ప్రతిభ కనబరిచినందుకు గాను మంగళవారం చిత్తూరు పోలీస్ మైదానంలో ఉత్తమ హెడ్ కానిస్టేబుల్‌గా జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీత గజేంద్ర ను సీఐ నాగరాజురావు, ఎస్సై రాంభూపాల్, పోలీస్ సిబ్బంది అభినందించారు.



స్వాతంత్ర్య సమరయోధుడు టిసి రాజన్‌ను సన్మానిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్



కలెక్టర్ సగిలి షన్మోహన్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డిఆర్‌డిఎ పిడి తొలసి, సోషియల్ వెల్ఫర్ డిడి రాజ్యలక్ష్మి, ఏఎస్‌పి శ్రీలక్ష్మి

సమస్యలుంటే కూర్చొని మాట్లాడుకుందాం



ప్రజాశక్తి-వెదురుకుప్పం: పంచాయతీలో ఏవైనా సమస్యలు ఉంటే కూర్చొని మాట్లాడుకుందామని తిరుమలయ్య పల్లె వైసీపీ సీనియర్ నాయకులు చిన్నస్వామి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ పెద్దదని, గిట్టని వారు కొంతమంది నాపై అబాండాలు వేస్తున్నారన్నారు. పంచాయతీల్లో ఏవైనా సమస్య లు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేస్తానని తెలిపారు. అలా కాకుండా లేనిపోని అభాండాలు వేస్తే అది మంచి పద్ధతి కాదు అని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలియజేశారు.

స్నేహిత్‌కు ఎంబీబీఎస్ సీటు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డిపల్లి సురేష్ కుమారుడు రెడ్డిపల్లి స్నేహిత్ నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. స్నేహిత్ విజయవాడ శ్రీ చైతన్య కాలేజీలో చదువుతూ నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించారు. దీంతో స్నేహిత్‌కు నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉచితంగా ఎంబీబీఎస్ సీటు దక్కింది. తమ కుమారుడికి నంద్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉచితంగా సీటు దక్కడంపై రెడ్డిపల్లి సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

రేషన్ బియ్యం విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: రేషన్ బియ్యాన్ని విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ కుమారస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 37 రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం రేషన్ కార్డు కలిగిన ప్రజలకు రేషన్ బియ్యాన్ని ఇస్తుండగా వాటిని కొందరు సద్వినియోగం చేసు కోకుండా అక్రమంగా అమ్మేస్తున్నట్లు ఆరోపణలు వస్తు న్నాయన్నారు. ఒక వేళ ఎవరైనా అక్రమంగా విక్రయిస్తూ పట్టుబడితే వారి రేషన్ కార్డు రద్దు చేసి, వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్ఆర్ పురం: మండలంలోని రేషన్ కార్డు దారులకు, రేషన్ డీలర్లకు, ఎండియు ఆపరేటర్లు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా తీసుకోబడిన రేషన్ బియ్యాన్ని, ఇతర నిత్యావసర సరుకులను అమ్మరాదని మంగళవారం ఎస్ఆర్ పురం తహశీల్దార్ లోకనాథ పిళ్లై అన్నారు.

ఆచార్య జాన్ సుష్మాకు జీవిత సాఫల్య పురస్కారం



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఆచార్య జాన్ సుష్మాకు జీవితకాల సాఫల్య పురస్కారం లభించింది. రాంకో అకడమిక్ అండ్ రీసెర్చ్ సంస్థ బోధన పరిశోధన, విస్తరణ రంగాల్లో విశేష కషి చేసిన వారికి ఏటా గుర్తించి మహిళలకు ఈ పురస్కారాన్ని అందజేస్తారు. ఇందులో భాగంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని బయోటెక్నాలజీ విభాగానికి చెందిన ఆచార్యులు జాన్ సుష్మ ఆ సంస్థ అందించే జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యారు. చెన్నైలో నిర్వహించిన అవార్డు ప్రదాన సభలో అవార్డులను స్వీకరించారు. జీవిత సాఫల్య పురస్కారం అవార్డు రావడంపై వర్సిటీ ఉపకులపతి ఆచార్య భారతి, రిజిస్ట్రార్ ఆచార్య రజిని, బయోటెక్నాలజీ విభాగాధిపతి, అధ్యాపకులు, పరిశోధకులు, అభినందనలు తెలిపారు.

జయశ్యామ్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి : ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు, వైసీపీ పట్టణ యువత అధ్యక్షుడు బుల్లెట్ జయశ్యామ్ రాయల్ పుట్టినరోజు వేడుకలు రేణిగుంట అభయ క్షేత్రంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతుల సమక్షంలో జయశ్యామ్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచి, ప్రత్యేక ప్రతిభావంతులకు అన్నదానం చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలో కూడా పలుచోట్ల అన్నదానం చేశారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేదు



విలేకరుల సమావేశంలో పాల్గొన్న టీడీపీ మహిళా నేతలు

ప్రజాశక్తి-రామకుప్పం: వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ లేదని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు కార్జాల అరుణ తెలిపారు. మంగళవారం రామకుప్పం టీడీపీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహిళల కంట కన్నీరు దూరం చేస్తూ దీపం పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారని, వైసీపీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ సిలిండర్ల ధరలు రెట్టింపు చేశారన్నారు. అదేవిధంగా అమ్మ ఒడి ద్వారా ఎంతమంది పిల్లలున్నా రూ.15 వేల చొప్పున ఇస్తామన్న జగన్ అధికారంలోకి వచ్చాక ఒక్క విద్యార్థికి మాత్రమే పరిమితం చేశారన్నారు. చంద్రబాబు మహి ళలు ఎదుర్కొంటున్న బాధలను గుర్తించి టీడీపీ అధికా రంలోకి వచ్చాక ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని తెలిపారు. కుటుంబంలో ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తారన్నారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధి జరగాలంటే తప్పక టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వైసీపీ పాలనలో మహిలాభివృద్ధికి చేసిందేమీ లేదన్నారు. మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కరువైందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు, మహిళలు సంతోషంగా గడపాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. సమావేశంలో కుప్పం నియోజకవర్గ అధ్యక్షురాలు అనసూయమ్మ, మాజీ జిల్లా ఉపాధ్యక్షురాలు, మాజీ ఎంపీటీసీ అలివేలు మంగమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు సుగుణమ్మ, మండల మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ, బి లోకమ్మ, భువనేశ్వరి, రాణమ్మ, స్థానిక మహిళా నేతలు పాల్గొన్నారు.